17వ
సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,25 జనవరి 2024

భవన నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి - ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలు నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే సంబంధిత అధికారులను ఆదేశించారు. వై.రామవరం మండలంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల సిబ్బందికి నూతనంగా నిర్మిస్తున్న క్వార్టర్స్ ను ఐటీడీఏ పీవో పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో సూరజ్ గనోరే మాట్లాడుతూ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది క్వార్టర్స్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, క్వార్టర్స్ నిర్మాణానికి ఆరు ముందుగా మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నిర్మాణ పనులు ఏవిధంగా జరుగుతున్నది పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు పరిశీలించడం జరిగింది. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతీరోజు ఆహార పదార్థాలు అందించాలన్నారు. వారానికి రెండుసార్లు చికెన్, తాజా కూరగాయలు ఏ విధంగా సరఫరా చేస్తున్నారో పీవో ఆరా తీశారు. అదేవిధంగా పాఠశాలలో తరగతి గదులను ఆయన సందర్శించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలని, అదేవిధంగా ఈ సంవత్సరానికి సంబంధించిన సిలబస్ సకాలంలో పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు సంబంధించిన షూస్, కిట్లు ప్రాజెక్ట్ అధికారి విద్యార్థులకు అందజేయడం జరిగింది. అదేవిధంగా వై.రామవరంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, దుప్పులపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వెంట గిరిజన సంక్షేమశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.డేవిడ్ రాజ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

షర్మిల దూకుడు.. కాంగ్రెస్‌కు ప్రయోజనం చేకూర్చేనా..!

- నేడు కాకినాడ జిల్లాలో పిసిసి అధ్యక్షురాలు షర్మిల పర్యటన
- నగరంలో పాదయాత్ర
- నాయకులు, బాధితులతో సమావేశాలు
- కీలక నేతలతో భేటీ
- జగన్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

ఉమ్మడిగోదావరిజిల్లాలసూర్యబ్యూరో :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం వై.ఎస్.షర్మిల దూకుడు పెంచారు. రాష్ట్రం మొత్తం చుట్టేలా..సుడిగాలి పర్యటన ప్రారంభించి నేడు కాకినాడ జిల్లాలో పర్యటించనున్నారు. అయితే రాష్ట్రంలోనే కాకుండా జిల్లాలో కూడా పూర్తిగా అంపశయ్యపై ఉన్న కాంగ్రెస్ పార్టీకి షర్మిల ఏవిధంగా కాయకల్ప చికిత్స చేసి, పార్టీని బతికిస్తారన్నదానిపై పెద్దయెత్తున చర్యలు జరుగుతున్నాయి. 2004 నుంచి 2014 వరకు కేంద్రంలోను, రాష్ట్రంలోను కూడా అప్రతిహతంగా అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌ను విభజించి చేసిన తప్పుకు ఆంధ్రరాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో కోలుకోనీయకుండా తమ ఆగ్రహాన్ని చూపుతూ వస్తున్నారు. 2014-2019 అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎక్కడా కనీసం డిపాజిట్లు రాని పరిస్థితి కలిగించారు. ప్రజల కోసం ఇప్పటికీ కాంగ్రెస్‌పై చల్లారలేదు. 2021లో నిర్వహించిన మున్సిపల్, మండల పరిషత్, జిల్లా పరిషత్, గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ఒక్కచోట కూడా విజయం అనే పదం వినపడకుండాచేశారు. ఆంధ్రప్రదేశ్‌ను విభజించడంతో తీవ్రంగా నవ్యాంధ్ర ప్రజలు నష్టపోయారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మంట పెడుతున్నారని తెలుసుకున్న ఆ పార్టీకి చెందిన నాయకులు, అంతవరకూ కీలకమైన మంత్రి పదవులు, ఇతర పదవులు, శాసనసభ్యులుగా ఉన్నవారు కూడా పార్టీని విడిచిపెట్టి అధిక సంఖ్యలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోగా, కొందరు తెలుగుదేశం పార్టీలోను, మరికొందరు బిజెపిలోనూ చేరారు. 2019 నాటి ఎన్నికల్లో పరిస్థితి మరింతగా దిగజారిపోయింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఒక్క స్థానం కూడా డిపాజిట్ దక్కించుకోలేక పోయింది. నేడు కనీసం అభ్యర్థులే కనుమరుగైపోయారు. పోటీ చేసేందుకు ఎవరూ ముందుకు రాని పరిస్థితికి దిగజారింది. ఇంతలా క్షీణించిపోయినప్పటికీ బ్రతికించే నాయకులు కనిపించలేదు. ఈ పరిస్థితుల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి కుమార్తె వై.ఎస్. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం, ఆమెకు పిసిసి బాధ్యతలు ఎఐసిసి అప్పగించడంతో ఆమె ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే బాధ్యతలను తీసుకున్నారు. ఇందులో భాగంగా ఆమె జిల్లాల పర్యటనను ప్రారంభించారు. నేడు కాకినాడ జిల్లాలో ఆమె పర్యటించనున్నారు. సూర్యకళామందిరంలో నిర్వహించే డిసిసి విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారు. అంతకుముందు ఆమె బస చేసే జిఆర్‌టి గ్రాండ్‌నుంచినగరంలోపాదయాత్రగా సూర్యకళామందిరానికి చేరుకోనున్నారు. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఆమె మాట్లాడతారు. గతంలోపిసిసిఅధ్యక్షునిగాపనిచేసిన వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి పదవిని కూడా చేపట్టారు. ఇప్పుడు ఆయన కుమార్తె షర్మిల

కూడా పిసిసి అధ్యక్ష పదవిని చేపట్టారు. అయితే ఆమె ముఖ్యమంత్రి పదవిని ఎప్పుడు చేపడతారన్నది కాలంసమాధానం చెప్పనుంది. ప్రస్తుతం 2024 ఎన్నికల నాటికి ఆమె కాంగ్రెస్ పార్టీకి సరైన చికిత్స చేయవలసి వుంది. ఒకపక్క బలమైన వై.ఎస్.జగన్ నేతృత్వంలో అధికారంలో వున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తోను, మరోపక్క బలమైన ప్రతిపక్ష పార్టీ టిడిపి తోను పోటీ పడి కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో కనీస స్థాయిలో అయినా గుర్తింపు తెచ్చే విధంగా ఎటువంటి చర్యలు చేపడతా రన్నదానిపై కాంగ్రెస్ పార్టీలోనే కాకుండా,అన్నిరాజకీయ పార్టీలలో కూడా పెద్దయెత్తున చర్చలు జరుగుతున్నాయి. కాకినాడ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి షర్మిల పిసిసి పగ్గాలు చేపట్టిన తరువాత ఏయే పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లోకి చేరుతారన్నదానిపై కూడా చర్చలు జరుగుతున్నాయి. వైసీపీలో ఎటువంటి పదవులు, గుర్తింపు రాని కొందరు మళ్ళీ మాతృ సంస్థ అయిన కాంగ్రెస్ పార్టీ వైపు చూసే అవకాశాలున్నట్లుగా కూడా ప్రచారం జరుగుతోంది.

కాకినాడలో వికసిత్ భారత సంకల్పయాత్ర

- కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన
- పాల్గొన్న కమిషనర్ నాగ నరసింహారావు, కేంద్ర ప్రభుత్వ శాఖల అధికారులు

కాకినాడ, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బుధవారం కాకినాడలో వికసిత భారత్ సంకల్పయాత్ర పేరిట అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రేచర్లపేట సచివాలయం, రాజీవ్ గృహకల్ప ప్రాంతాలలో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు కేంద్ర పథకాలను గురించి ప్రజలకు వివరించారు. పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నప్పటికీ వాటిపై సరైన అవగాహన లేకపోవడం వల్ల ఎంతోమంది ఉపయోగించుకోలేక పోతున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఆయా శాఖల అధికారులను ప్రజల వద్దకు పంపి పథకాలపై అవగాహన కల్పిస్తోందన్నారు. నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం. ఏసుబాబు అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వికసిత్ భారత సంకల్పయాత్ర క్యాలెండర్ ను కమిషనర్ నాగ నరసింహారావు, కార్యదర్శి ఎం.ఏసుబాబు, పలువురు బిజెపి నాయకులు, ప్రజలు, లబ్ధిదారుల సమక్షంలో ఆవిష్కరించారు. అభివృద్ధికి పునరంకితమవుతామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు వై.మాలకొండయ్య, బిజెపి నాయకులు ముత్తా నవీన్, రంబాల వెంకటేశ్వరరావు, సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, ఏడిదకృష్ణ, కే.గంగాధర్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

27 నుంచి 'వైయస్సార్ ఆసరా' సంబరాలు

-12చోట్ల నిర్వహణకు ఏర్పాట్లు-3,700గ్రూప్‌లకురూ.26కోట్ల లబ్ది
- కార్పొరేషన్ కమిషనర్ నాగ నరసింహారావు

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడలో ఈనెల 27 నుంచి 31వ తేదీ వరకు వైయస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ సి.హెచ్.నాగ నరసింహారావు చెప్పారు. స్థానిక స్మార్ట్ సిటీ సమావేశ మందిరంలో వైయస్సార్ ఆసరా పంపిణీ ప్రక్రియపై సిఓలు, ఆర్‌పి లతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఇదే అంశంపై నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కాకినాడ నగరంలోని 12 వేర్వేరు ప్రాంతాలలో ఐదు రోజులపాటు వైయస్సార్ ఆసరా సంబరాలు జరుగుతాయన్నారు. పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్, సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కౌడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, ఏఎంసీ చైర్పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి, ఇతర ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరవుతారన్నారు. కాకినాడ సిటీ పరిధిలో సుమారు 3,700 గ్రూపులకు సంబంధించి 38 వేలమంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆసరా పథకం ద్వారా లబ్ధి పొందనున్నారని కమిషనర్ చెప్పారు. వీరికి రూ.26 కోట్ల లబ్ధి చేకూరుతుందని వివరించారు. ఆయా ప్రాంతాలలో జరిగే ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి లబ్ధిదారులంతా తప్పనిసరిగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. వైయస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమాన్ని సక్సెస్ చేసే దిశగా ఆర్.పి. లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కమిషనర్ కోరారు. సమావేశంలో మెప్మా పీడీ ప్రియాంవద, టిపిఆర్ఓ మానే కృష్ణమోహన్, ఆర్.పి.లు పాల్గొన్నారు.

పూడిక తీతలకు నోచుకోని పంట కాలువలు

- రైతు సమస్యలను పట్టించుకోని యంత్రాంగం

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతే దేశానికి వెన్ను మొక్క అంటూ నేతలు అధికారులు ప్రసంగాలు గుప్పిస్తారు. దేశంలో స్వాతంత్రం తరువాత ఆంధ్రప్రదేశ్ ని ఎందరో రాజకీయ పార్టీ లనేతలు పాలించారు అభివృద్ధి పేరుతో కులాలు మతాలు పరంగా వేలకోట్ల ప్రభుత్వం నిధులు కేటాయించి ఖర్చు చేస్తున్న నేపథ్యంలో దేశానికి పట్టెడి మెతుకులు పెట్టే రైతు ఈరోజు సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నాడు. టిడిపి వైసిపి కాంగ్రెస్ పార్టీలు ఉమ్మ డి ఆంధ్రప్రదేశ్లో అధికారాన్ని వెలగ పెట్టాయి ఏనాడైనా రైతు సమ స్యల పరిష్కారానికి నేనున్నానంటూ ముందుకు వచ్చిన నాయకులు గురవయ్యారు. వివరాల్లోకి వెళితే గొల్లప్రోలు మండలం ఆయకట్ట భూములు సీతానగరం లక్ష్మీపురం చేబ్రోలు పొలాలు మల్లవరం సరిహద్దు పొలాలు ఇలా సుమారు 5000 ఎకరాల పంట భూము లకు సాగునీరు అందించే వంటకాలువలుదశాబ్దాలనుండి పూడిక తేతలకు నోచుకోని కారణంగా కాలువ ఇరు వైపుల పూడ్చుకుపోయి పంట కాలవ దట్టమైన అడవిని తలపిస్తుందని పలువురు స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పంట కాలువ దట్టమైన పిచ్చి మొక్కలు గుర్రపు డెక్క రెల్లి గడ్డి ఆవురు దుబ్బులు పంట కాలవలో బలంగా పెరిగి కాలువ కీకా కారణ్యాన్ని తలపించడంతో ఈ కాలువలో ప్రమాదకరమైన విష సర్పాలు ఇతర క్రిమి కీటకాలకు గొల్లప్రోలు పట్టణ సూరంపేట ఒబందా వంటకాలువ ఆవాసంగా మారింది. ఆరుగాలం శ్రమించి పంట సాగు చేసే రైతన్నలు ఈ కాలువ వైపు చూడాలంటేనే బెంబేలెక్కిపోతున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత ఇరిగేషన్ అధికారులకు ప్రజా ప్రతినిధులకు రైతు సమస్యలు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు.

రూ.కోటి దాటిన వెంకన్న హుండీ ఆదాయం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి హుండీ ఆదాయాన్ని లెక్కించారు. 35 రోజుల కాలానికి రూ.1,02,78,663లు, బంగారం 11 గ్రాములు, వెండి 739 గ్రాములు, పలు దేశాలకు చెందిన విదేశీ కరెన్సీ నోట్లు; విశ్వేశ్వరస్వామివారి ఆలయ హుండీ 35 రోజులకు రూ.2,54,454 లు సమకూరింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో చైర్మన్ రుద్రరాజురమేష్‌రాజు,కమిటీసభ్యులు పర్యవేక్షణాధికారులుగా కె.విజయలక్ష్మి,ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, రాధాకృష్ణ, ఎన్.వి.ఎన్.ఎస్.వి. ప్రసాద్‌రాజు తదితరులు ఉన్నారు.

చిక్కాల సత్యవతి కుటుంబ సభ్యులను పరామర్శించిన నారా భువనేశ్వరి

కాకినాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి జైలులో నిర్బంధించిన సమయంలో వేదనకు గురై అసువులు బాసిన కాకినాడ నగర తెలుగు మహిళా అధ్యక్షురాలు చిక్కాల సత్యవతి కుటుంబసభ్యులను 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి బుధవారం కాకినాడ సిటీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, పిల్లి అనంతలక్ష్మి లతో కలిసి చిక్కాల సత్యవతి నివాసానికి విచ్చేసి చిక్కాల సత్యవతి కుటుంబసభ్యులు భర్త చిక్కాల రామచంద్రరావు, కుమార్తె నాగ సాయిలక్ష్మి, కుమారుడు మనోజ్ కుమార్, కోడలు అలేఖ్య మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, అవినీతి పాలనపై పోరాటం చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడుపై జగన్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి జైల్లో నిర్బంధించడం జరిగిందని, చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అనేక నిరసన కార్యక్రమాలు, రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరగగా చంద్రబాబు అరెస్టుతో మనోవేదనకు గురై కాకినాడ సిటీ నియోజకవర్గం నందు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరంలో కాకినాడ నగర మహిళ అధ్యక్షురాలు చిక్కాలసత్యవతికుప్పకూలి మృతి చెందడం జరిగిందని, చంద్రబాబు అరెస్టుతో రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మనోవేదనకు గురై మృతి చెందడం జరిగగా,చంద్రబాబు సతీమణి భువనేశ్వరి 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా మృతి చెందిన కార్యకర్తల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి పార్టీ ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల సునీత, సంఘాని నాగూర్, మల్లిపూడి నాగదీపిక, సంఘాని గంగాధర్, గుజ్జు దుర్గ, మీసాల సునీత, ఎం.డి. ఆన్సర్, కోపమాతి నాగ కుమారి, దేవు జయలక్ష్మి, పంతాడి రాజు, ఓలేటి ఆదినారాయణ, పాలిపు నాగరాజు, వీరవేణి, మేడిశెట్టి చిన్ని, సంఘాన్ని నూకరాజు, కొల్లు ప్రకాష్, బాబీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన ప్రచార రథంపై వైకాపా దాడి

- ఆందోళనకు దిగిన మాజీ ఎమ్మెల్యే
- బాధితులకు అండగా నిలబడిన నల్లమిల్లి

పెదపూడి, మేజర్ న్యూస్ : పెదపూడి మండలం శహపురం గ్రామంలో జనసేన పార్టీ ప్రచార రథం అడ్డుకుని వైసీపీ నాయకులు ధ్వంసం చేసారు. వైకాపా నాయకుల దౌర్జన్యం ను టీడీపీ నాయకులు అడ్డుకొని ఆందోళనకు దిగారు. అనపర్తి మాజీ ఎమ్మెల్యే, టీడీపీరాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రంగప్రవేశంచేసిదాడికి పాల్పడిన వైకాపా నాయకులకుగట్టిగాకౌంటర్ఇవ్వడంతో శహపురంలో పరిస్థితి ఒక్క సారిగా ఉద్రిక్తంగా మారింది. పూర్తి వివరాల్లోకెళితే కాకినాడ రూరల్ మండలం మాధవపట్నం గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు అనే వ్యక్తి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై ఉన్నా అభిమానం తో స్వచ్ఛందంగా జనసేన పార్టీ ప్రచార రథంను ఏర్పాటు చేసుకొని కాకినాడ డివిజన్ లో గ్రామ గ్రామన పవన్ కళ్యాణ్ కు మద్దతుగా ప్రచారం చెప్పట్టారు. ఇందుకు కాకినాడ డీఎస్పీ నుండి అనుమతులు తీసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా గత మూడు రోజుల క్రితం శహపురం గ్రామంలో ప్రచారం రథంను తీసుకురాగా వైకాపా నాయకులు ప్రచారం రథంను అడ్డుకొని పెదపూడి పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. విషయం తెలుసుకున్న మాజీఎమ్మెల్యేనల్లమిల్లిరామకృష్ణారెడ్డిఎస్ఐతో మాట్లాడటంతో అనుమతులు అన్ని సక్రమంగా ఉండటంతో వాహనాన్ని పోలీసులు విడిచిపెట్టారు. బుధవారం కూడా శహపురంలో ప్రచారరథంను తీసుకురాగా వైకాపా నాయకులు చందల్లా రమణ, బుద్దాల శ్రీను, వాసంశెట్టి రాము తదితరులు కలిసి ప్రచార రదాన్ని అడ్డుకొని దాడి చేసారు. ఎన్నికలు నోటిఫికేషన్ రాకుండా ప్రచారం ఎలాచేస్తారు అంటూ వాహనం తాళాలు తీసుకొని దౌర్జన్యంకు దిగారు. ఈ సమయంలో అటుగా వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకొనివైకాపా శ్రేణుల దౌర్జన్యంను అడ్డుకున్నారు. దీంతో టీడీపీ, జనసేన, వైకాపా శ్రేణులు భారీగా మోహరించారు. పరిస్థితి ఒక్క సారిగా ఉద్రిక్తంగా మారింది. దీంతో ఫోన్ ద్వారా ఎస్ఐ కు పిర్యాదు చేయాలని నల్లమిల్లి ప్రయత్నం చేయగా

ఎస్ఐ అందుబాటులో లేకపోవడంతో సిఐకి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. నల్లమిల్లి పిర్యాదుకు స్పందించి సంఘటన స్థలానికి ఎస్ఐ వచ్చిఇరువర్గాలను శాంతింప చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ టీడీపీ, జనసేన కూటమిని వైకాపా ప్రభుత్వం తట్టుకోలేకపోతుందన్నారు. నియోజకవర్గంలో టీడీపీ, జనసేన కు వస్తున్నా ఆధారణనుచూసి తట్టుకోలేని అనపర్తి ఎమ్మెల్యే జనసేన ప్రచారం రథంపైదాడి చేయించా లని కుట్ర పన్నారని, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రచార రథం పై వైకాపా నాయకులు దాడి చేశారని ఆరోపించారు. మిడి మిడి జ్ఞానంతో ఉన్నా వైకాపా నాయకులకు ఎంత సర్ది చెప్పిన విషయం అర్థంకాలేదని,ఎన్నికల నోటిఫికేషన్‌తో సంబంధం లేకుండా ప్రచారం చేసుకోవచ్చన్నా విషయాన్ని వైకాపా నాయకులకు వివరించిన వారూ మూర్ఖత్వంగా అడ్డుకోవడం దారుణమన్నారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని నల్లమిల్లి డిమాండ్ చేశారు. ఇంకా మిగిలింది 80 రోజులు మాత్రమేనని, ఆ తరువాత టీడీపీ, జనసేన ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని, అప్పుడు ఎవ్వరిని వదలమని హెచ్చరించారు. ఈ ఘటనపై పెదపూడి పోలీస్ స్టేషన్‌లో భాదితుడు జనసేన పార్టీ అభిమాని వెంకటేశ్వర రావు పిర్యాదు చేసినట్టు మీడియా కు తెలిపారు. దీనిపై పెదపూడి ఎస్ఐ శోభన్ కుమార్‌ను వివరణ కోరగా ఇంకా ఫిర్యాదు అందలేదని తెలుపడం గమనార్హం..

రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈవిఎమ్ గోడౌన్ తనిఖీ

- 24×7 సిసి కెమెరాల పర్యవేక్షణలో ఈవిఎమ్ గోడౌన్
- మృతి చెందిన ఓట్ల తొలగింపుకు డెత్ సర్టిఫికెట్ తప్పనిసరి
- కలెక్టర్ కె.మాధవీలత

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : సాధారణ తనిఖీల్లో భాగంగా తూర్పు గోదావరి జిల్లాకు సంబందించిన బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వివి ప్యాడ్స్ ను భద్ర పరిచిన గోడౌన్ ను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసితనిఖీ చెయ్యడంజరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా కె. మాధవీలత తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక ఎఫ్‌సిఐ గోడౌన్‌లో ఏర్పాటు చేసిన ఈవిఎమ్స్ భద్రపరచిన గోడౌన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ ఇప్పటికే ఎస్ఎస్ఆర్ 2024కి చెందిన ఓటరు తుది జాబితా ప్రకటించడం జరిగిందన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తూర్పు గోదావరీ జిల్లాకు కేటాయించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలకు చెందిన యూనిట్స్ బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వివి ప్యాడ్స్ లను తనిఖీ చేసి భద్ర పరచడం జరిగిందన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు సాధారణ తనిఖీల్లో భాగంగా నేడు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేసి, రిజిస్టర్ లో సంతకాలు చెయ్యడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పోలీసు భద్రతతో పాటు, సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ గోడౌన్‌ను మూడు షిఫ్టులలో పోలీసుభద్రతకల్పించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ కేంద్రంలో భద్రపరచినజిల్లాకు కేటాయించిన 5,971 బ్యాలెట్ యూనిట్స్, 5,463 కంట్రోల్ యూనిట్స్, వివిపాట్ యూనిట్స్ 4,927 లను సాంకేతికంగా తనిఖీ చేసి, వాటి పని తీరును నిర్ధరణ చెయ్యడం యూనిట్స్ పనితీరు పరిశీలించి కేంద్ర ఎన్నికల కమిషన్‌కు నివేదిక ఇచ్చినట్లు తెలియ చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మరణించినఓటర్ల తొలగింపుకొరకుజాబితాఇచ్చామనిఅయినా తొలగించ లేదని కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. మృతి చెందిన ఓటర్ల కు చెందిన ఓటరు యొక్క డెత్ సర్టిఫికెట్‌తో కూడి ఫారం 7 సంబంధిత బి ఎల్ ఓ ద్వారా ధరఖాస్తు చేస్తే అటువంటి వాటిని ఓటరు జాబితా నుంచి తొలగించడం జరుగు తుందనీ కలెక్టర్ మాధవీలత తెలియ చేశారు. కలెక్టర్ వెంట అర్బన్ తహసిల్దార్ వి.సుస్వాగతం, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ - నలబాటి రమేష్ (శ్యామ్) , వైయస్ఆర్ సీపీ - వై రాజశేఖర్,రాయుడుగణేష్, టిడిపి సలాది ఆనంద్, సిహెచ్. శ్రీనివాస రావు, బిజెపి - బి.రామచంద్ర రావు, కలెక్టరేట్ ఎన్నికల డి టి సునీల్ తదితరులు ఉన్నారు.

ఈ నెల 31న జిల్లా ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం

కాకినాడ, మేజర్ న్యూస్ : ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, జిల్లా ప్రజాపరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం ఈ నెల 31వ తేదీ ఉదయం 10-30 గంటల నుండి జిసియం బాలయోగి సమావేశ మందిరంలో జడ్పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన జరుగుతుందని జడ్పి ముఖ్య కార్యనిర్వహణాధికారి ఏ.రమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ సమావేశంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో వివిధ శాఖల ద్వారా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ప్రగతిని ప్రధాన అజెండాగా సమీక్షించడం జరుగుతుందని, సంబంధిత శాఖల అధికారులు తమతమ శాఖల పూర్తి సమాచారంతో ఈ నెల 31వ తేదీ ఉదయం 10-30 లకు హాజరు కావాలని ఆయన కోరారు.

జడ్డంగిలో వైఎస్ఆర్ ఆసరా సంబరాలకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

రాజవొమ్మంగి,మేజర్న్యూస్ : మండలంలోని జడ్డంగి గ్రామంలో గురువారం నిర్వహించనున్న వై ఎస్ఆర్ 4వ విడత ఆసరా సంబరాలకి ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ భాస్కర్ ముఖ్యఅతిథులుగా హాజరువుతున్నట్లు ఎంపీడీఓ ఎంవి.రంగారావు తెలిపారు. జడ్డంగి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు మధ్యాహ్నం 2 గంటలకు జరుగనున్న ఈ కార్యక్రమంనకు ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయం గృహసారదులు, కన్వీనర్లు హాజరు కావాలని ఆయన కోరారు.

జాతీయ స్థాయి టైక్వాండో పోటీల్లో మెరిసిన కోనసీమ విద్యార్థులు

అంబాజీపేట, మేజర్ న్యూస్ : ఈనెల 19 నుండి 21వరకు రాజస్థాన్ సవ్వయిమాదాపూర్‌లో జరిగిన 40వ జాతీయస్థాయి సీనియర్స్, జూనియర్స్ టైక్వాండో పోటీలలో కోనసీమ విద్యార్థులు విజేతలుగా నిలిచారని కోనసీమ జిల్లా టైక్వాండో సెక్రెటరీ, సీనియర్ కోచ్ పి.త్రిమూర్తులు తెలిపారు. ఈ పోటీలలో అంబాజీపేటకు చెందిన విద్యార్థులు పలు విభాగాల్లో పతాకాలు సాధించారు.కొరిగి (ఫైట్) సీనియర్స్ విభాగంలో కె.వైష్ణవి గోల్డ్ మెడల్, బి.హెచ్. సౌమ్య సిల్వర్ మెడల్; పుంసే (పాట్రన్) సీనియర్స్ విభాగంలో పి.భార్గవి శ్రీకళ బ్రాన్జ్ మెడల్, కె.వైష్ణవి. బ్రాన్జ్ మెడల్ సాధించారు.విజేతలను డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి సురేష్ కుమార్, హెచ్.ఎం., ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ, ప్రజా ప్రతినిధులు అభినందించారు. అంబాజీపేట విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించటం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేసారు.

శారీరక, మానసిక ఎదుగుదలకు క్రీడలు దోహదం

- ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యే కన్నబాబు
- ఘనంగా ముగిసిన 67వ జాతీయ లాన్ టెన్నిస్ టోర్నమెంట్
- వ్యక్తిగత విభాగంలో ప్రథమ స్థానం అర్జున్ రాఠీ (హర్యానా)
- టీమ్ విభాగంలో ప్రథమ స్థానం హర్యానా జట్టు

కాకినాడ,మేజర్న్యూస్ : శారీరక మానసిక ఎదుగుదలకు క్రీడలు ఎంతో సహకరిస్తాయని, కాకినాడ పట్టణం జాతీయ స్థాయి క్రీడలకు వేదికగా నిలవడం శుభ పరిణామమని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు పేర్కొన్నారు. ఐదు రోజులుగా కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియం నందు జరుగుతున్న 67వ జాతీయ స్థాయి లాన్ టెన్నిస్ టోర్నమెంట్ బుధవారంతో ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా డీఎస్ఏలో ఏర్పాటు చేసిన బహుమతి ప్రదధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ, కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు ఇతర ప్రజాప్రతినిధులు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురసాల కన్నబాబు మాట్లాడుతూ శారీరక మానసిక ఎదుగుదలకు క్రీడలు ఎంతగానో సహకరిస్తాయన్నారు. జాతీయస్థాయిలో చక్కగా ప్రతిభను కనబరిచిన విద్యార్థులందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు. జాతీయస్థాయి క్రీడా పోటీలు చక్కగా నిర్వహించిన అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆడుదాం ఆంధ్రా ద్వారా యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి కృషి చేసి చేస్తున్నారన్నారు.శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. అద్భుతమైన ప్రతిభను కనబరిచిన క్రీడాకారులకు

అభినందనలు తెలిపారు. భవిష్యత్ లో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడల ద్వారా జాతీయ సమైక్యతను పెంపొందించవచ్చానిఆమె తెలిపారు. ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, డీఈవో జి.నాగమణి మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు చక్కటి ప్రతిభను కనబరిచారన్నారు. క్రీడాకారులకు, కోచులకు, మేనేజర్లకు ఎక్కడ లోటు లేకుండా చక్కగా సౌకర్యాలతో ఈ టోర్నమెంట్ నిర్వహించిన వివిధ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. జిల్లా యంత్రాంగానికి ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ. బి.వి.వి.ఎస్.వి ప్రసాద్ మాట్లాడుతూ ఈ ఐదు రోజుల్లో జాతీయస్థాయి టెన్నిస్ టోర్నమెంట్ నందు154మ్యాచులునిర్వహించడం జరిగిందన్నారు.ఎక్కడా వివాదాస్పదం కాకుండా మ్యాచ్‌లను నిర్వహించిన రిఫరీలకు కృతజ్ఞతలు తెలిపారు.

విజేతలు వీరే

వ్యక్తిగత విభాగం : ప్రథమ స్థానం– అర్జున్ రాఠీ (హర్యానా), ద్వితీయ స్థానం–వి.ధీరజ్(తెలంగాణ),తృతీయ స్థానం–వహీన్‌పటేల్, (గుజరాత్), నాల్గవ స్థానం– శాండిల్య (తెలంగాణ)టీమ్ విభాగం : ప్రథమ స్థానం –హర్యానా, ద్వితీయ స్థానం– గుజరాత్, తృతీయ స్థానం– మహరాష్ట్ర, నాల్గవ స్థానం– ఢిల్లీ.ఈ కార్యక్రమంలో కరప, కాకినాడ రూరల్ మండలం జెడ్పీటీసీ సభ్యులు వై.సుబ్బారావు, ఎన్.రామకృష్ణ, చీఫ్ రిఫరీ శ్రీకుమార్, పాఠశాల గేమ్స్ ఫెడరేషన్‌రాష్ట్ర ఛైర్మన్మన్ జి.భానుమూర్తి, ఉప విద్యాశాఖాధికారులు ఆర్.జె.డేనియల్ రాజు, డి.సుభద్ర, డి.ఎస్.డి.వో బి.శ్రీనివాస కుమార్, మండల విద్యాశాఖ అధికారులు సి.హెచ్.రవి, ఏసుదాసు, బి.శివ ప్రసాద్, ఆర్.వి.ప్రసాద్, పి.పుల్లయ్య, ప్రధానోపాధ్యాయులు టీ.వీ.ఎస్.రంగారావు,వ్యాయామ ఉపాధ్యాయులు వి.రవిరాజు. వై.బంగారు రాజు,ఎన్.శ్రీహరిరాజు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతే జగనన్న లక్ష్యం

– ఎమ్మెల్యే సత్తి

అనపర్తి, మేజర్ న్యూస్ : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లోనూ మహిళలు రాణించాలని మహిళాల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని అనపర్తి ఎమ్మెల్యే డా. సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అనపర్తి, పొలమూరు, మహేంద్రవాడ, కొప్పవరం, కుతుకులూరు గ్రామాలలో ఏర్పాటుచేసిన నాలుగవ విడత ఆసరా కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ ఆసరా కార్యక్రమాన్ని అమలు చేశారని, స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక పురోగతికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నింటినీ చెప్పిన సమయానికి మాట తప్పకుండా అమలు పరిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), అనపర్తి టౌన్ అధ్యక్షులు రంగంపేట మండలం ఇంచార్జ్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, జడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మీ వెంకటరెడ్డి, రాష్ట్ర బట్రాజు కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముఖ చిట్టి రాజు, వైస్ ఎంపీపీ పులగం బుల్లి రెడ్డి, కర్రి దాసు, అనపర్తి సర్పంచ్ వారాకుమారి, పొలమూరు గ్రామం సర్పంచ్ గుడాల ధనలక్ష్మి, ఉప సర్పంచ్ సత్తి సురారెడ్డి, ఎంపీటీసీ సత్తి కనకా రెడ్డి, మాజీ జెడ్పిటిసి సత్తి రామారెడ్డి, మేడపాటి గంగిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ సత్తి అమ్మిరెడ్డి, గ్రామ కన్వీనర్ చందు, మాజీ ఎంపీటీసీ కొవ్వూరి వెంకటరెడ్డి (స్టీల్ కొట్టు రెడ్డి), మహేంద్రవాడ సర్పంచ్ మల్లిడి జయప్రభ ఉపసర్పంచ్ మల్లిడి గంగరాజు, సొసైటీ మాజీ అధ్యక్షుడు తాడి రామ సత్యనారాయణ రెడ్డి (అబ్బు), మల్లిడి శ్రీనివాసరెడ్డి, తేతల వెంకటరెడ్డి, కొవ్వూరి జగ్గిరెడ్డి, సబ్బెళ్ళ శ్రీనివాసరెడ్డి మేడపాటి శ్రీనివాసరెడ్డి, కొప్పవరం గ్రామం సర్పంచ్ కర్రి మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ మల్లిడి వీర రాఘవరెడ్డి, ఎంపీటీసీ పాతంశెట్టి మంజు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ తాడి సూరారెడ్డి తదితరులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

మంచినీటి అంతరాయంపై ప్రత్యేక అధికారి దృష్టి సారించాలి

– కలెక్టర్‌ను కలిసిన టిడిపి నాయకులు

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో మంచినీటి సదుపాయం అంతరాయంపై తగు చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక అధికారి వారు క్రింద స్థాయి అధికారులతో సమీక్షలు పెట్టే విధంగా కార్యాచరణ చేపట్టాలని కాకినాడ జిల్లా కలెక్టర్ కాకినాడ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డాక్టర్ కృతికా శుక్లాని తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్, మాజీ కార్పొరేటర్ ఒమ్మి బాలాజీ కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో కొన్ని రోజులుగా సామర్లకోట నుండి కాకినాడ రిజర్వాయర్లకు వచ్చేటువంటి మంచినీటి పైపులైను మరమ్మత్తుల సందర్భంగా కాకినాడ నగరవాసులకు తీవ్రంగా త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, ఆ సమస్యను తీర్చేందుకు మన నగరపాలక సంస్థ పరిధిలో కేవలం 5 వాటర్ ట్యాంకులు మాత్రమే పని చేయడం వలన క్షేత్రస్థాయిలో కాకినాడ ప్రజలకు మంచినీటిని సరఫరా చేయలేకపోతున్నారన్నారు. కొన్ని ప్రైవేటు వాటర్ ట్యాంకుల ద్వారా యుద్ధ ప్రాతిపదికన ప్రజలకు మంచినీరు అందే విధంగా ప్రత్యేక అధికారి వారు చర్యలు తీసుకోవాల్సిందిగా వారు కలెక్టర్ వారిని కోరుతున్నామన్నారు .గతంలో ఉన్న కాకినాడ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి వారానికి ఒకసారి కాని నెలకు 2 సార్లు కాని కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోగల వివిధ శాఖల వారీగా నగరపాలక సంస్థ కార్యాలయ నందు క్షేత్రస్థాయి అధికారులతో సమీక్షలు జరపడం వలన కాకినాడ నగరంలో జరుగుతున్నటువంటి అనేక సమస్యలు ప్రత్యేక అధికారి వారి దృష్టికి వచ్చేవని, తమరు ప్రత్యేక అధికారిగా వచ్చినప్పటి నుండి కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయాలలో ఒక్క సమీక్ష కూడాచేపట్టకపోవడంవలనఅధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా కాకినాడ ప్రజల సమస్యలను గాలికి వదిలేసారన్నారు. నగరపాల కసంస్థనాలుగుచోట్లఏర్పాటు చేసినవంటి కార్యాలయాలను విడివిడిగా తమరు సమీక్ష సమావేశాలు ఏర్పాటుచేసి కాకినాడ ప్రజ సమస్యలను తీర్చే విధంగా తమరు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కడలి వెంకటరమణ, కసరపు శివ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పైప్ లైన్ మరమ్మత్తు పనులు పరిశీలించిన కమిషనర్

- యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశం
- నేటి నుంచి యధావిధిగా మంచినీటి సరఫరా

కాకినాడ, మేజర్ న్యూస్ : సామర్లకోట కెనాల్ నుంచి శశికాంత్‌నగర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌కు ముడినీటిని సరఫరా చేసే పైప్ లైన్‌కు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు ఆదేశించారు. అచ్చంపేట సమీపంలోని ఉండూరు వద్ద పైప్ లైన్ ధ్వంసం కావడంతో రెండు రోజులుగా కొన్ని ప్రాంతాల్లో మంచినీటి సరఫరాకు అంతరాయం కలిగిన నేపథ్యంలో కమిషనర్ అధికారులతో కలిసి అక్కడ జరుగుతున్న మరమ్మత్తు పనులను బుధవారం పర్యవేక్షించారు. పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పైప్‌లైన్ డామేజ్ కావడం వల్ల శశికాంత్‌నగర్ ట్రీట్మెంట్ ప్లాంట్ పరిధిలోని సుమారు ఎనిమిది డివిజన్ల పరిధిలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. రమణయ్యపేట, బొందగుంట, కొండేలుపేట, డి–మార్ట్, దుమ్ములపేట, పర్లోపేట, రాజీవ్ గృహకల్ప వంటి ప్రాంతాలకు మంచినీటి సరఫరాలో సమస్య తలెత్తిందన్నారు. ఈ కారణంగా ఆయా డివిజన్ల ప్రజలు మంచినీటి కోసం ఇబ్బంది పడకుండా నగరపాలక సంస్థ వాటర్ వర్క్స్ విభాగం వద్ద అందుబాటులో ఉన్న ఆరు మంచినీటి ట్యాంకర్లతోపాటు మరో 6 అదనపు ట్యాంకర్లను కూడా సమకూర్చి మంచినీటిని సరఫరా చేస్తున్నామన్నారు. పైప్ లైన్ మరమ్మత్తు పనులను మరింత వేగవంతంగా చేపట్టి సత్వరమే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారుల ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గురువారం ఉదయం నుంచి శశికాంత్ నగర్ ట్రీట్మెంట్ ప్లాంట్ పరిధిలోని ప్రజలకు యధావిధిగా మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనుల ప్రగతిని ఎస్ఈ పి.సత్య కుమారి కమిషనర్ వివరించారు, కార్యక్రమంలో ఆయన వెంట నగరపాలక సంస్థ ఈఈ మాధవి, ఏఈ రమేష్, వాటర్ వర్క్స్ సిబ్బంది ఉన్నారు.

మడ అడవులను పరిరక్షించుదాం

కాకినాడ, మేజర్ న్యూస్ : మడ అడవులను పరిరక్షించి– పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ప్రముఖ పక్షి శాస్త్రవేత్త కోక మృత్యంజయరావు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ క్రాప్స్, అటవీశాఖ మరియు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి 25వ తేది వరకు చిత్తడి నేలల సంరక్షణ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం 8 పాఠశాల నుంచి 186 మంది విద్యార్థులు కోరంగి అభయారణ్యమును సందర్శించారు. చిత్తడి నేలలు– మడ అడవుల పరిరక్షణ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు చిత్తడి నేలల సంరక్షణ అనే విషయంపై చిత్రలేఖన, క్విజ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ పక్షి శాస్త్రవేత్త కోక మృత్యంజయరావు మాట్లాడుతూ మడ అడవులను– పరిరక్షించుకోవలసిన ఆవశ్యకత అందరిపైనా ఉందన్నారు. చిత్తడినేలల ద్వారా భవిష్యత్తు తరాలకు నీరు అందించవచ్చుని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ చేస్తున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కె.మహేష్ మాట్లాడుతూ చిత్తడి నేలలే పర్యావరణ పరిరక్షణలో ముఖ్య భూమిక పోషిస్తాయన్నారు. మడ అడవులు వివిధ జీవరాశులకు ఊపిరితిత్తుల వంటివన్నారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ క్రాప్స్ జిల్లా సమన్వయకర్త కె.వి.కె. మహేశ్వరరావు మాట్లాడుతూ చిత్తడి నేలలు వివిధ జీవజాతులకు సంతాన ఉత్పత్తి కేంద్రంగా పనిచేస్తాయని తెలిపారు. గ్రీన్ క్రాప్స్ రాష్ట్ర ప్రాజెక్టు ఆఫీసర్ ఎమ్.గోవిందరావు మాట్లాడుతూ చిత్తడి నేలలు వరద నియంత్రణ, చేపల ఉత్పత్తి, నీటిని శుద్ధి చేయుట, కార్బన్ నిల్వ మరియు వన్యప్రణులు, జీవజాతుల మనుగడకు సహకరిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ క్రాప్స్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, అటవీశాఖ సిబ్బంది కె.భైరవ మూర్తి, ఓ.శ్రీను, సంధ్యా రాణి, మంగరాజు, లత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చర్చ లేకుండా కోట మిగుల బడ్జెట్ ఆమోదం...

సామర్లకోట, మేజర్ న్యూస్ : ఎలాంటి చర్చకు అవకాశం లేకుండా రూ. 7,20,85,555 ల మిగులు బడ్జెట్ ను మున్సిపల్ కౌన్సిల్ ఆమోదించింది. ఎవరికి అర్థంకాని విధంగా మున్సిపల్ బడ్జెట్ కేవలం అంకెల గారడీ గా ఏర్పాటు చేశారని కౌన్సిలర్ లు ఆరోపించారు. సామర్లకోట మున్సిపాలిటీలో కౌన్సిల్ సాధారణ, బడ్జెట్ సమావేశాలు మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణ మూర్తి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. సమావేశంలో తొలుత వార్డు సమస్యలపై చర్చించేందుకు జీరో అవర్ కేటాయించాలని కౌన్సిలర్ కరణం రాజ్ కుమార్ అధ్యక్షులను కోరారు. అయితే సాధారణ సమావేశం తో పాటు ప్రత్యేక సమావేశమైన బడ్జెట్ ఆమోదాన్ని తెలపాల్సి ఉన్నందున సమయాభావం వలన జీరో అవర్ లేకుండా ఎజెండా అంశాలను ప్రారంభించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్ సూచించారు. దానితో జీరో అవర్ కు కౌన్సిల్ చైర్ పర్సన్ సమయాన్ని ఇచ్చేందుకు నిరాకరించారు. కాగా ఏజెంట్ అంశాలను ఏమాత్రం చర్చించకుండానే ఎజెండా మొత్తాన్ని ఆమోదిస్తున్నట్టు వైస్ చైర్మన్ జాన్ మోజెస్ ప్రకటించగా అధికార పక్ష కౌన్సిలర్లు దానికి మద్దతులిచ్చారు. దానితో సాధారణ సమావేశంలోని అంశాలన్నీ ఏకగ్రీవంగా ఆమోదం పొందాయి. దానిలోని ఒక అంశంగా పొందుపరిచిన మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్సిపి సీనియర్ నేత దవులూరి సుబ్బారావు కో ఆప్షన్ సభ్యుని పదవికి రాజీనామా అంశం కూడా ఉండగా దానిని ఎలాంటి చర్చ లేకుండా కౌన్సిల్ ఆమోదించడం విశేషం.

–మిగుల బడ్జెట్ ఆమోదం :సామర్లకోట మున్సిపాలిటీలో 2024 – 25 సంవత్సరానికి గాను మిగులు బడ్జెట్ను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. 2023–24 ఆర్థిక సంవత్సరానికి గాను మిగులు బడ్జెట్ గా చూపించిన రూ. 9,57,15,566 లతో కలిపి 2024–25 ఆర్థిక సంవత్సరంలో రూ. 27,06,24,988 ఆదాయం రాగలదని అంచనాలు చూపిస్తూ దానిలో రూ. 29,42,55,000 ఖర్చు కాగలరని అంచనా వేసి రూ. 7,20,85,555 లు మిగిలి ఉంటుందని అంచనాలతో కూడిన బడ్జెట్ కౌన్సిల్ వద్ద ఉంచగా దానిపై ఎలాంటి చర్చ లేకుండానే అధికారపక్ష కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. అయితే బడ్జెట్ ఎజెండా లోని అంశాలను పూర్తిస్థాయిలో వివరించకుండా దానిని ఆమోదించడం ఎంతవరకు సబబని అధికారపక్ష కౌన్సిలర్లు కరణం రాజ్ కుమార్, పితాని కృష్ణ, నేతల హరిబాబులు ప్రశ్నించారు. ఎలాంటి సబ్ ప్లాన్ నిధులు రాకపోయినా వాటిని ఖర్చు చేసినట్టు ఎజెండాలో పొందుపరిచి, అంకెల గారడీగా బడ్జెట్ ఏజెండాను తయారు చేశారని కౌన్సిలర్ హరిబాబు ఆరోపించారు. ఇంకా ఎజెండా చేతికిచ్చి వాటిపై చర్చ లేకుండా ఆమోదించేందుకు సమావేశం నిర్వహించడం ఎందుకని తమతో సంతకాలు తీసుకొని పంపించవచ్చు కదా అని కౌన్సిలర్ రాజ్ కుమార్ తీవ్రంగా ధ్వజమెత్తారు. ఏది ఏమైనా చెప్పుకోదగ్గ చర్చ లేకుండానే సామర్లకోట మున్సిపల్ బడ్జెట్ ఎజెండాను ఆమోదించడం పట్ల కొందరు కౌన్సిలర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అందరు కౌన్సిలర్లు, మున్సిపల్ అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

153 ఇళ్లలో 27 ఇళ్ళకు నోటీసులు రాలేదని గిరిజనుల గుండెల్లో గుబులు

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : వింతగా ఇది నిజం ! ఎట్టకేలకు పోలవరం, నిర్వాసితుల పరిహారం, పరిహాసం మాడుతూ వడ్డిగూడెం, పంచాయతీలోని ధర్మతాళగూడెంలో, ప్రవేశించి 27 కుటుంబాలకు వెక్కిరించింది.. (ఇంకా సొమ్ములు ఇవ్వలేదండోయ్.) చింతూరు నుంచి వచ్చిన భూసేకరణ అధికారులు 153 ఇల్లు ఉన్నాయని అందులో 126 ఇళ్ళ కు అవార్డు నోటీసులు ఇచ్చి 27 ఇళ్లకు వారంలో పరిహారం నోటీసులు ఇస్తామని ఇప్పటి వరకు126 ఇళ్లకు అప్రూవల్ వచ్చాయని మిగిలినవి అవార్డు(అంటే సొమ్ము) ఆమోదించడానికి పంపించామని అవి రాగానే! ఇస్తామని వారు స్పష్టంచేశారు. దాంతో గ్రామాల్లో జనాలు ఒక్కసారిగా గయ్యమ న్నారు.నోటీసులు ఇస్తే అందరికి ఇవ్వాలని,ఒకచిన్న గ్రామంలో కొందరికిఇచ్చి కొందరికి అపడంతో అనుమానంతో ఊగి పోయారు. ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.అనుమానం ఎందుకంటే గత అనుభవాల్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పటికి గతంలో పరిహారం తీసుకున్న గ్రామాల్లో కొందరికి సొమ్ములు చేతికి రాలేదు.వాళ్లు వరరామచంద్రాపురం, తహాశీల్దార్, ఆఫీస్ నుండి .చింతూరు,కు అక్కడ నుంచీ రాజమండ్రి, ఆఫీసు వరకు గత కొంతకాలంగా చక్కర్లు కొడుతున్న వైనాన్ని గమనించిన గ్రామాల్లో నిర్వాసితులు వెనుక బడితే వెనకెనని అందుకే మా ఊళ్ళో అందరికీ ఒక్కసారిగానే నోటీసులు ఇవ్వాలని వచ్చినవారిని గట్టిగానే ప్రశ్నిస్తున్నారు. చింతూరు నుంచీ వచ్చిన అధికారులు వారం రోజుల్లో మిగిలిన వారికి కూడా తప్పకుండా ఇస్తామని హామీ ఇచ్చారు.అసలు చిన్న ఊరిలో ఉన్న గ్రామలకు పరిహారం చెల్లించాలని నిర్ణయం చేయడానికి కారణం ఏమిటి? అంకెలు పెంచి గ్రామాల సంఖ్యను చెప్పు కోవడానికా!అధికారుల ఆలోచన.లేకపోతే ఒక గ్రామ పంచాయతీ లో సుమారు మూడు వేల ఇళ్లు ఉన్న గ్రామ పరిధిలో 127 ఇళ్లకు పరిహారం ఆమోదించారు. అని చెప్పడానికి కారణం ఏంటి? ఎవరికీ అంతుచిక్కని సమస్య.గిరిజనలకు ఇచ్చామని చెప్పుకోవడానికా ! అనుమానం ఏమిటంటే కుకునూరు లో 2017 లో అవార్డు ఎంక్వైరీలు చేసి ఇప్పటికి వారికీ పరిహారం ఇవ్వకుండా మళ్ళీ ఇంటి విలువలు తగ్గించిన వైనం జరిగింది. మనకు ఆ దారేనా ? ఆ దారే ఐతే మన పరిస్థితి గోదారే. చూద్దాం వారంలో ఏం జరుగుతోందో...

ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్‌ను కలిసిన ప్రముఖ సినీ గాయకులు ఆర్పి పట్నాయక్

చింతూరు, మేజర్ న్యూస్ : బుధవారం ఒడిస్సా రాష్ట్రం ఇస్మాయిల్ నగర్‌లోని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ఆశ్రమానికి ఆర్పి పట్నాయక్ విచ్చేశారు. తొలుత పట్నాయక్ గురించి తెలియకపోవడంతో ఇతర పేషెంట్లు మాదిరిగానే పలుకరించినప్పటికీ...అసలు విషయం తెలుసుకున్న తర్వాత ఆర్పి పట్నాయక్‌ను జమాల్ ఖాన్ సాదరంగా ఆహ్వానించి గౌరవించి సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. మీరు రాగాలతో రోగాలను నయం చేస్తారని, నేను ఆయుర్వేదంతో రోగులకు సేవ చేస్తున్నానని చలోక్తులతో జమాల్ ఖాన్ పలుకుతూ ఇద్దరి మధ్య హాస్యాస్పదమైన సంభాషణ కొనసాగింది. జమాల్ ఖాన్ ఆయుర్వేద చికిత్స విధానాన్ని తెలుసుకొని ఆర్పి పట్నాయక్ వెతుక్కుంటూ ఒడిస్సా రాష్ట్రం మోటు తాలూకా మలకనిగిరి జిల్లాలో మారుమూల ప్రాంతమైన ఇస్మాయిల్ నగర్ కు చేరుకోవడం ఎంతో ప్రాచుర్యాన్ని సంతరించుకుంది. చుట్టూ దట్టమైన అడవి, ప్రధాన రహదారి నుండి జమాల్ ఖాన్ ఆశ్రమానికి మట్టి రోడ్డు గుంతలతో నిండి ఉంటుంది. అయినా జమాల్ ఖాన్ వైద్యుడిపై పూర్తి నమ్మకంతో రోగులు ప్రతిరోజు వందల సంఖ్యలో వస్తున్నారు.

ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా "కబ్జా" నాటిక..

సామర్లకోట, మేజర్ న్యూస్ : ప్రవాసాంధ్ర ప్రజా నాట్య మండలి ఆధ్వర్యంలో డి వి సత్య నారాయణ స్మారక నాటక పోటీలు పేరుతో బిలాయిలో ఈనెల 22,23 తేదీల్లో నిర్వహించిన నాటక పోటీల్లో శృంగార వల్లభ ఆర్ట్స్ క్రియేషన్స్ సామర్లకోట చెందిన "కబ్జా" నాటిక ద్వితీయ ఉత్తమ నాటికగా ఎంపికైంది. సామర్లకోట సకల కళా సమాఖ్య గౌరవాధ్యక్షులు, ప్రముఖ రచయిత, దర్శకులు కెబి ఆనంద్ దర్శకత్వంలో, కొంతం కాశీ విశ్వనాథ్ రచనలో రూపొందించిన ఈ నాటిక ఆద్యంతం సభికులను ఆకట్టుకున్నట్టు దర్శకులు ఆనంద్ చెప్పారు. కాగా ఉత్త

ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు చెల్లించాలంటూ నిరసన

చింతూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం చింతూరు డివిజన్ స్థాయిలో నిరసన కార్యక్రమం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఒక గంటపాటు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పండా. కృష్ణయ్య మాట్లాడుతూ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం బకాయిపడిన ఏపీ జిఎల్ఐ, పిఆర్సి, డిఎ, సరెండర్ లీవ్స్ బకాయిలు ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేస్తానని ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే జనవరి 28న రాజమండ్రిలో జరిగే పాత పెన్షన్ సాధన సభకు ఉద్యోగులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొగ్గ ముత్తయ్య, ఎం.సోమరాజు, ఎన్.జగదీష్, ఎం.రామకృష్ణ, పి.రాజారావు, ఎం.విజయ, కళ్యాణి, అప్పారావు, బ్రహ్మయ్య, నాగయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

కాండ్రకోటలో నారా భువనేశ్వరి పర్యటన

– మృతుడు కుటుంబ సభ్యులను పరామర్శ

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ఇటీవల రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టు చేయడాన్ని తట్టుకోలేక గత ఏడాది సెప్టెంబర్ 11వ తేదిన గుండెపోటుతో మరణించిన కాండ్రకోట గ్రామానికి చెందిన బుద్దాల సుబ్బారావు (72) కుటుంబాన్ని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి బుధవారం పరామర్శించి రూ.3లక్షల చెక్‌ను వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ తెలుగుదేశం కార్యకర్తల తరపున పార్టీ ఎప్పుడూ వెన్నంటే ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, గుడా మాజీ డైరెక్టర్ ఎలిశెట్టి నాని, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

– జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

కాకినాడ, మేజర్ న్యూస్ : ఆడ శిశువు పట్ల వివక్షతతో జరిగే భ్రూణ హత్యలను నివారించడంతో పాటు జిల్లా లో గిరిజన గ్రామాలు, లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కాకినాడ జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో వివేకానంద సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి జాతీయ బాలికా దినోత్సవం, మల్టీ మెంబర్ అప్రోప్రియెట్ అథారిటీ, పీసీ, పీఎన్‌డీటీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టామన్నారు. ఆల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి బాలిక చదువుకోవాలని చదువు ద్వారానే మహిళల యొక్క సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ అన్నారు. మహిళలు స్వాతంత్రంగా బ్రతకగలము అదే ధైర్యము వచ్చినప్పుడు మాత్రమే వివాహం గురించి ఆలోచించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఫోర్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ హరినారాయణ మాట్లాడుతూ బాలికలపై వివక్షత లేకుండా మగ పిల్లల మైండ్ సెట్ కూడా మార్చాలని, అప్పుడే బాలికలు మహిళలు సురక్షితంగా ఉంటారని, ఆడపిల్లల మనుగడకు రక్షణ ఏర్పడుతుందని ఆయన అన్నారు. బాలికలతో పాటు బాలురకు కూడా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిలో చిన్నప్పటినుండే బాలికలపై అవగాహన కల్పించి వారి అభిప్రాయాలలో మార్పు తేవాలని ఆయన సూచించారు. జిల్లా ఎస్పీ ఎస్.సతీశ్ కుమార్ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టము, విద్యా హక్కు చట్టం, బాల్యవివాహాలు, గృహహింస తదితర చట్టాలు బాలికలకు, మహిళలకు రక్షణగా ఉన్నాయని, వీటి ద్వారా అన్ని విధాలుగా సపోర్ట్ ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఎస్పీ తెలిపారు. డిఎం అండ్ హెచ్‌వో జే.నరసింహ నాయక్ మాట్లాడుతూ పిండ లింగ నిర్ధారణ చట్టంపై ప్రతి గ్రామ స్థాయిలో వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ, స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు చేపట్టామని తెలిపారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు స్కానింగ్ సెంటర్‌లోనూ పీసీ, పీఎన్‌డీటీ చట్టానికి సంబంధించిన బోర్డులను, వాల్ పోస్టర్లను, ధరల పట్టిక, ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1800-425-3365ను తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఎస్సీ పిసిఆర్ మెంబర్ ఆదిలక్ష్మి మాట్లాడుతూ బాలికలు విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చునని మీ కాళ్ళ మీద మీరు నిలబడాలని మీకు అండగా అనేక చట్టాలు ఉన్నాయని వాటన్నిటిని గురించి తెలుసుకొని వాటిని వినియోగించుకొని బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు రావాలని ఆమె ఆకాంక్షించారు. 2024 జనవరి 24న జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకుని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సేవ్ గర్ల్ చైల్డ్ నినాదంతో విద్యార్థులకు వక్తృత్వ, వ్యాస రచన, పెయింటింగ్, పోస్టర్ ప్రదర్శన వంటి అంశాలపై పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ భేటీ బడావో బేటి పడావో పోస్టర్స్, స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, డీఐవో డా.రత్న కిషోర్, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. లావణ్య కుమారి, డీసీహెచ్ఎస్ డా. స్వప్న, ఎన్జీవో ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు సమానత్వం గౌరవం అనే సూత్రాలను పాటించాలి

– పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయురాలు వెంకటలక్ష్మి

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : ఆడపిల్లలకు సమానత్వం, గౌరవం అనే సూత్రాలను పాటించినప్పుడే బాలికా దినోత్సవానికి నిజ మైన గౌరవం లభిస్తుందని ఇంచార్జీ హెచ్.ఎం. వెంకట లక్ష్మి అన్నారు. బుధవారం బాలికా దినోత్సవాన్ని ఘనంగా భారీర్యాలీతో నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్.ఎం.వెంకటలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అసమానతల గురించి అవగాహన కల్పించేందుకు ప్రతీ సంవత్సరం జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటారని స్పష్టంచేశారు.ఈరోజు విద్య, ఆరోగ్యం, పోషకాహారం,సమాన అవకాశాల కోసం మాత్రమే కాకుండా బాలికల హక్కుల గురించి అవగాహనను పెంపొందించడం,బాల్య వివాహాలు,వివక్ష,బాలికలపై హింస వంటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వం,జాతీయ బాలికా దినోత్సవం ద్వారా ప్రతీ ఆడపిల్లకు సమానత్వం, గౌరవం అనే సూత్రాలను హైలైట్ చేయడం లక్ష్యంగా పెట్టుకుందని ఆమె సూచించారు. ప్రతీ సంవత్సరం,ఈ రోజున బాలికల సాధికారత సందేశాన్ని వ్యాప్తి చేయడానికి దేశవ్యాప్తంగా అవగాహన ప్రచారాలు నిర్వహించబడతాయని ఆమె తెలిపారు. ఇది ప్రతీ అమ్మాయికి సమాన అవకాశాలు, గౌరవాన్ని అందించడం, వారి విద్యను ప్రోత్సహించడం, వంటి అంశాల ప్రాముఖ్యత గురించి సమాజానికి గుర్తుచేస్తుందని ఆమె అన్నారు.ఈరోజు బేటీ బచావో! బేటీ పఢావోతో! సహా భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ ప్రచారాలు,కార్యక్రమాలకు అనుగుణంగా ఈ రోజు కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆమె స్పష్టంచేశారు. జాతీయబాలిక దినోత్సవం సందర్భంగా,స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరరామచంద్రాపురం, విద్యార్థినులు భారీగా ఇందిరా గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.బాల్య వివాహాలు అరికట్టాలని, అరాచక శక్తుల నుండి మనకు మనమే రక్షణ కల్పించుకోవాలని ఆమె అన్నారు. ఈ ర్యాలీలో ఉపాధ్యాయురాల్లు భారతి, సుబ్బమ్మ, శ్యామల, వరలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతాపై అవగాహన తప్పని సరి

– లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం

– కేవి.కృష్ణా రావు

రాజమహేంద్రవరం, మేజర్న్యూస్ : 35వ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని బుధవారం స్థానిక శ్రీ గౌతమి స్కూల్ నందు 8,9 మరియు 10వ తరగతి విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహన కల్పించడం జరిగినదని జిల్లా రవాణా అధికారి కె వి కృష్ణా రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా రవాణా అధికారి వారి కార్యాలయము నందు లైసెన్సు ల కొరకు మరియు వేరే యితర పనుల నిమిత్తము కార్యాలయము నకు వచ్చిన వారికి జిల్లా రవాణా అధికారి వారు రహదారి భద్రత పై అవగాహన కల్పించడం జరిగినదని పేర్కొన్నారు. 35వ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన అవగాహన కార్యక్రమాలలో సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎస్. సబితా, జి. రాధిక దేవి, మెడికల్ ఆఫీసర్ పి. మాధురి దేవి, ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ ఎ.ఎస్.ఐ. రాంబాబు శ్రీ గౌతమి స్కూల్ సిబ్బంది, రవాణా శాఖ కార్యాలయంలో సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పి.వి.వి.డి.సాయికుమార్,కార్యాలయపర్యవేక్షకులువి. శ్రీనివాసాచార్యులు, ఎల్.పెన్సిన్ బాబు, సిబ్బంది జె.ఎం. ఇమ్రాన్, కె. పావని, జె.సుధాలక్ష్మి, ఎం.విజయ బాబు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

వాహన డ్రైవర్ల అందరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి

– మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్‌రావు

చింతూరు, మేజర్ న్యూస్ : ఆటో, టాటా మ్యాజిక్ తదితర వాహన డ్రైవర్ల అందరూ విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని చింతూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పులి ఆనందరావు ఆటో, మ్యాజిక్ డ్రైవర్లందరికి సూచించారు. ఎర్రంపేటలోని రవాణా శాఖ కార్యాలయంలో డ్రైవర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో పలు సూచనలను ఆయన తెలియజేశారు. అలాగే ముఖ్య అతిథిగా హాజరైన చింతూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆటో, మ్యాజిక్ డ్రైవర్లు అందరూ ప్రయాణికుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని కోరారు. పరిమితికి మించి వాహనంలో ప్రయాణికులను ఎక్కించరాదని హెచ్చరించారు. అలాగే మితిమీరి స్పీడుగా వాహనాలు నడపకూడదని, మద్యం సేవించి వాహనం నడపకూడదని డ్రైవర్లకు సూచనలు జారీ చేశారు. అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్వేత సాయి మాట్లాడుతూ ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, నకిలీ ఇన్సూరెన్స్ ఏజెంట్ల వద్దకెళ్లి ఇన్సూరెన్స్ పొందవద్దని సూచించారు. ఏదైనా ప్రమాదం జరిగితే నకిలీల వల్ల మోసపోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. అలాగే ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని అన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు పోలీసులకు సమాచారం ఇచ్చి క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడాలని కోరారు. ప్రతి వాహనానికి ఫిట్నెస్ సర్టిఫికెట్ పొంది ఉండాలని పేర్కొన్నారు. అలాగే రోడ్లపై ఉన్న భద్రత సంకేతాలను ప్రతి ఒక్కరూ గుర్తు ఎరగాలని కోరారు. ఈ విషయమే తాము డ్రైవర్లకు స్పెషల్ క్లాసులు నిర్వహిస్తామని చెప్పారు. ప్రతి వాహనానికి ఇంజన్ చేర్పులు మార్పులు చేయకూడదన్నారు. ప్రతి వాహనానికి సంబంధించి ఇన్సూరెన్స్, సి.బుక్కు, ఫిట్నెస్ సర్టిఫికెట్ తదితర డాక్యుమెంట్లు అన్ని కలిగి ఉండాలని పేర్కొన్నారు. గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు ఉండేవని ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా, రోడ్డు భద్రత మాసోత్సవాలుగా మార్పు చెందాయని పేర్కొన్నారు. డ్రైవర్లకు ఈ నెలలో ప్రొజెక్టర్ ల ద్వారా స్పెషల్ క్లాసులు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండలంలోని ఆటో, టాటా మ్యాజిక్ డ్రైవర్లు పాల్గొన్నారు.

అవే కష్టాలు...అదే నిట్టూర్పులు

– ఈ ప్రభుత్వానికి పట్టవా..!

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : అవే కష్టాలు అదే నిట్టూ ర్పులు, వరరామచంద్రాపు రం, విలీన మండలాల ప్రజ ల బాధలు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి పట్టావా?ఒక అధికారి మునుగుతుందని, మరో అధికారి ఇప్పుడే మున గదని, మునిగిన ఊర్లను (గ్రామాలను) చూపిస్తే! అది ముంపు కాదని ఒక "అధికారి" డిక్లర్ చేస్తారు.ఏది నమ్మాలి?ఏది నిజం!ఏది అబద్ధం?అధికారులు ఇలా...!ప్రజా ప్రతినిధులు మరోలా!ఎన్నాళ్లీ కష్టాలు,ఎప్పుడు తీరేదీ బాధలు,ప్రజాప్రతినిధులు వస్తారు!. పోతారు?.కానీ ఇక్కడ అధికారులే కీలకం,అధికారులు కరెక్టుగా ఉంటే ప్రజాప్రతినిధులు తప్పకుండా సహకరిస్తారు. నిర్వాసితులకు న్యాయం జరుగుతుంది. ప్రతీ ఏటా నష్టపోతున్నాం,వ్యవసాయ పనులు(ఆలస్యంగా) వెనుక ప్రారంభిస్తున్నాం,కొన్ని సందర్భాల్లో ప్రకృతి కన్నెర్ర చేస్తే పూర్తిగా నష్టపోతున్నాం.ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే విలీన మండలాల ముఖ్యంగా వరరామచంద్రాపురం, మండల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ప్రాజెక్టుకోసం నిధులు ఇస్తా ఉన్నారు. నిర్వాసితులకు ఎందుకు ఇవ్వడంలేదు. కేంద్రం17,414 కోట్ల రూపాయలు,కేబినేట్ ఆమోదించాక విడుదల చేశారని,నిర్వాసితులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. కానీ ఈ ప్రభుత్వాలకు ఏమేరకు చిత్తశుద్ధి ఉంది అనే అంశంపై నిర్వాసితులు కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. వందలాది కుటుంబాలు, వేలాదిమంది ప్రజల త్యాగపలమే ఈ పోలవరం ప్రాజెక్టు,కానీ ప్రస్తుత పరిస్థితి సూస్తుంటే !త్యాగాలు చేసిన గిరిజన ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు.(అవసరం ఉంటే) ఎన్నికలు వస్తే హామీల వర్షం, అవసరం తీరాక(5) ఐదేళ్ల వరకు సాగదీత...ఎవరైనా ఇదే పరిస్థితి ఒక విషయం ఏంటంటే నిర్వాసితులు,పాపం ఊరికే పోదు తప్పకుండా తలుగుతుంది. అప్పుడు ఎవరికైనా తిప్పలు తప్పవు.ఎంతో గొప్పలు చెప్పారు. ఇప్పుడెందుకు సాగదీత సర్వం త్యాగం చేసిన నిర్వాసితులను ఆదుకోండి..! ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండండి.

రాజమహేంద్రవరంలో ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ నూతన శాఖ

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ('ఉజ్జీవన్ ఎస్ఎఫ్‌బి బ్యాంక్') తన కొత్త శాఖను ఆంధ్రప్రదేశ్లోని రాజమండ్రిలో బుధవారం ప్రారంభించినట్లు ప్రకటించింది. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎండి మరియు సీఈవో ఇట్టిరా దేవిస్ మాట్లాడుతూ డిజిటల్ బ్యాంకింగుకు ప్రాధాన్యతనిస్తూ, ఆదాయ మార్గాలను వైవిధ్యపరిచేటప్పుడు విభిన్నమైన మరియు స్థిరమైన కస్టమర్ బేస్ను నిర్మించడం బ్యాంక్ లక్ష్యమని, ఉజ్జీవన్ ఎస్ఎఫ్‌బి దాని విస్తృతమైన బ్రాంచ్ మరియు డిజిటల్ నెట్వర్క్ ద్వారా యాక్సెస్ చేయగల ఆకర్షణీయమైన వడ్డీ రేట్లతో టర్మ్ డిపాజిట్లను అందజేస్తుంది అని తెలియజేశారు. రెగ్యులర్, ఎన్ఆర్ఈ మరియు ఎన్ఆర్‌వో కస్టమర్లకు 8.25% మరియు సీనియర్ సిటిజన్లకు 8.75%, 12 నెలల మరియు 80 వారాల (560 రోజులు) కాలవ్యవధికి వర్తించే అత్యంత సరసమైన ఫిక్స్డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను బ్యాంక్ అందిస్తుందన్నారు. నాన్-కాల్ చేయదగిన ప్లాటినా ఎఫ్‌డి అదే కాలవ్యవధికి 8.45% వద్ద అందుబాటులో ఉందని తెలిపారు. ప్రారంభోత్సవం గురించి ఆయన వ్యాఖ్యానిస్తూ "ఆంధ్రప్రదేశ్లోని రాజమండ్రిలో మా కొత్త బ్రాంచ్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉంది. మా అనుకూల బ్యాంకింగ్ ఉత్పత్తులు మరియు సేవలు, పొదుపులు మరియు డిపాజిట్లపై సరసమైన వడ్డీ రేట్లను కలిగి ఉంటాయి, ఇవి రాష్ట్ర నివాసితుల జీవితాల్లో సానుకూల మార్పును తీసుకురావడానికి మాకు సహకరిస్తాయి. కొత్త శాఖ ఏర్పాటు ఆర్థిక మరియు డిజిటల్ ఇంక్లూజన్ లక్ష్యాలను సాధించడంలో మా అంకితభావాన్ని బలంగా నొక్కి చెబుతుంది." అని పేర్కొన్నారు.

పెదపూడి మండలంలో వైకాపాకు గట్టిషాక్

– టీడీపీలో చేరిన గండ్రేడు ఎంపీటీసీ, వైకాపా గ్రామ కన్వినర్, ఉప సర్పంచ్

– టీడీపీ తీర్థం పుచ్చుకున్న 200 మంది వైకాపా శ్రేణులు

పెదపూడి, మేజర్ న్యూస్ : ఆంధ్ర రాష్ట్రాన్ని అన్నివిధాలా నాశనం చేసిన సైకో ముఖ్యమంత్రి వైయస్ జగన్ రెడ్డి చెర నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవలిసిన బాధ్యత ప్రజలందరి పై ఉందని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే గొరంట్ల బుచ్చయ్య చౌదరి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పెదపూడి మండలం గండ్రేడు గ్రామంలో సుమారు 200 మంది వైఎస్సార్సీపీ నాయకులు టీడీపీ తీర్థం తీసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభకు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా, ఎమ్మెల్యే గొరంట్ల బుచ్చయ్య చౌదరి, కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం కాకినాడ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, అనపర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు, నియోజకవర్గం పరిశీలకులు మోకా ఆనంద్ సాగర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై గండ్రేడు ఎంపీటీసీ గుత్తుల శివకుమార్, వైకాపా గ్రామ కన్వినర్ పిల్లి భాస్కర్ రావు, పెంకే ఏకాసి, గ్రామ ఉప సర్పంచ్ కర్రి శ్రీను మరియు సుమారు 200 మంది వైకాపా నాయకులు, కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టీడీపీ పొలిటిబ్యూరో సభ్యులు గోరంట్ల మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోకి గండ్రేడు నుండి భారీగా చేరికలు రావడం శుభ పరిణామమన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు ఈ చేరికలే సంకేతమని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో తెలుగుదేశం - జనసేన కూటమి అధికారం లోకి రావడం జరుగుతుందన్నారు. అనపర్తిలో రామకృష్ణారెడ్డి పోరాట యోధుడని, ఆయన గెలుపు ఖాయమనడానికి అనపర్తిలో వస్తున్న స్పందనే నిదర్శనమన్నారు. అనంతరం నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఒక నియంత పాలన సాగుతుందని, అందుకే ప్రజలు వైసిపిని సాగనంపేందుకు సిద్ధమవుతున్నారన్నారు. వైకాపా కోసం పనిచేసిన నాయకుల పై అక్రమ కేసులు పెట్టించిన ఘనత అనపర్తి ఎమ్మెల్యే కే దక్కిందన్నారు. మొన్న రంగాపురం, రామేశ్వరం, నేడు గండ్రేడు, కొద్దీ రోజుల్లో నాలుగు మండలాల లో అన్ని గ్రామాలలో తెలుగుదేశం పార్టీలోకి వచ్చేందుకు వైకాపా నాయకులు, కార్యకర్తలు సుముఖత వ్యక్తం చేస్తున్నారని, దీనిని ఎవరు అడ్డుకోలేరన్నారు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం -జనసేన కూటమి 160 స్థానాలలో గెలుపు ఖాయమన్నారు. అనపర్తి తో పాటు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు. సాగు నీరు లేక వరిపొలాలు బీడులుగా మారుతున్న సైకో జగన్ ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం పిల్లి సత్తిబాబు మాట్లాడుతూ శెట్టిబలిజ, కాపు, ఎస్సి, ఎస్టీ, బీసీ ల సంక్షమానికి కృషి చేసిన ఏకైక పార్టీ టీడీపీ మాత్రమేనన్నారు. కాపులు, ఎస్సి, బీసీ, మైనారిటీ లను మోసం చేస్తున్న ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయాన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు పుట్టా గంగాధర్ చౌదరి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు రాష్ట్రంలో తిరిగి పూర్వ వైభవం

అంబాజీపేట, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వస్తుందని, వైఎస్ఆర్ పార్టి నుండి ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో జాయిన్ కానున్నారని, ఇంకా కొంత మంది అధికార పార్టి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ అన్నారు.పి.గన్నవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నియోజక వర్గం కన్వీనర్ వంటెద్దు బాబి అధ్యక్షతన అంబాజీపేట మాచవరపు శివన్నారాయణ స్వగృహంలో జరిగింది. ఈ సమావేశానికి పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి గురువారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యకర్తల సమావేశానికి కాకినాడలో జరుగుతుందని, సమావేశానికి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ అతి పెద్ద పార్టీ అని, గెలుపు ఓటములు కాంగ్రెస్ కు కొత్త కాదని అన్నారు. ఈ సమావేశంలో పీసీసీ వైస్ ప్రెసిడెంట్ కొత్తూరి శ్రీను, పీసీసీ జనరల్ సెక్రెట్రీలు మహమ్మద్ ఆరిఫ్, మాచవరపు శివన్నారాయణ, ఏఐసిసి మెంబెర్ యార్లగడ్డ రవీంద్ర, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వడ్డి నాగేస్వరరావు, మండల అధ్యక్షులు నెల్లి వెంకటరమణ, అప్పన శ్రీరామకృష్ణ, చిట్టాల రామ జోగేశ్వరరావు, వాకపల్లి రాంబాబు, ములపర్తి మోహనరావు, ఆదుర్తి నారాయణమూర్తి, ముషిణి లక్ష్మణ్, మీసాల బాబి, నేలపూడి సుందర్‌రావు, నెల్లి నాగరాజు, నేలపూడి రవికుమార్, మొల్లేటి వెంకటేశ్వర రావు, నీతిపూడి బాల సత్యనారాయణ, గెడ్డం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ ఓటర్ దినోత్సవం

పెద్దాపురం, మేజర్ న్యూస్ : ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పెద్దాపురం నియోజకవర్గంలో 25వ తేదిన ఓటర్ దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్డీఓ జె.సీతారామారావు తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు పొందాలి - వినియోగించుకోవాలి అనే నినాదంతో ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి, అనంతరం సీనియర్ ఓటర్లను సన్మానించడం జరుగుతుందని, ఆయన పేర్కొన్నారు. 18 సం.లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు నమోదు చేయించుకుని, ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

పండుగ నెలలో పస్తులు

ఆర్డీఓ స్పందనలో అర్జీకి స్పందన

- ఆర్డీఓకు అభినందనలు తెలిపిన కాలనీ వాసులు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో పెద్దాపురం పట్టణ పరిధిలో గల శ్రీ విశాలాక్షి నగర్‌లో ఉన్న కాలనీ వాసులు గతంలో జరిగిన ఆర్డీఓ స్పందనలో రహదారుల వెంట వీధిలైట్లు వేయించాలని అర్జీ ఇవ్వడం జరిగింది. దీనికి స్పందించిన ఆర్డీఓ జె.సీతారామారావు సంబంధిత అధికారులను సమస్యను పరిష్కరించవలసినదిగా వెంటనే ఆదేశించడంతో విశాలాక్షి నగర్‌లో వీధిలైట్లు వెంటనే సంబంధిత అధికారులు వేశారు. తదనుగుణంగా కాలనీ వాసులు బుధవారం ఆర్డీఓ జె.సీతారామారావును మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలిపారు. ప్రజా సమస్యలపై ప్రతీ అధికారి ఆర్డీఓలాగా స్పందించాలని కాలనీవాసులు ఆశాభావం వ్యక్తం చేశారు.

త్వరలో టిడ్కో అపార్ట్‌మెంట్లు లబ్దిదారులకు అప్పగింత

- ఏపి టిడ్కో ఇఇ పి.రీటా

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో స్థానిక వాలుతిమ్మాపురం రోడ్డులో నిర్మించిన టిడ్కో (ఆంధ్రప్రదేశ్ టౌన్‌షిప్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్) అపార్ట్‌మెంటులను త్వరలో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా లబ్దిదారులకు అపార్ట్‌మెంటులను అందజేయడం జరుగుతుందని, ఎపి టిడ్కో ఇఇ పి.రీటా తెలిపారు.

బుధవారం ఆమె తెలుపుతూ పెద్దాపురం టిడ్కో అపార్ట్‌మెంటులో గతంల మొదటి విడతలో 1728 అపార్ట్‌మెంటులను పూర్తి చేసి, లబ్దిదారులకు అందజేయడం జరిగిందని, ఫేజ్-2లో 1584 అపార్ట్‌మెంటులను త్వరలో పూర్తి చేసి లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని, వీటికి ఇంకా వాటర్ వర్క్స్, మైనర్ వర్క్‌లు పూర్తికావలసి ఉందని, ఆమె తెలిపారు.

స్వచ్ఛత మన బాధ్యత...

- గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వేణుగోపాలకృష్ణ
- సమస్యల శాశ్వత పరిష్కారం కోసం గుడ్ మార్నింగ్
- రాజమండ్రి 17వ వార్డు, ఐఓసీఎల్, శంభు నగర్ కాలనీలో పర్యటించిన మంత్రి
- డ్రైనేజీ మురుగునీరు పారుదల, మెరుగైన శానిటేషన్, సెప్టిక్ ట్యాంక్ మరమ్మత్తులు కార్యాచరణ తో అమలు చేయాలి
- వీధి దీపాలు, మహిళలరక్షణపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలి
- మహిళలు దిశ యాప్ 100 కాల్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి
- మంత్రి వేణుగోపాల కృష్ణ

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ప్రజా ఆరోగ్య పరిరక్షణకు పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యతని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ సంక్షేమం రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి మరియు రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ పేర్కొన్నారు. స్వచ్ఛత మన బాధ్యత.. గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా

జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ సంక్షేమం రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి మరియు రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ బుధవారం ఉదయం రాజమండ్రి రూరల్ నియోజకవర్గం రాజమండ్రి 17వ వార్డు, ఐఓసీఎల్ కాలనీ, శంభు నగర్ కాలనీలను పర్యటించి పలు డ్రైనేజీ, పార్కుల పరిశుభ్రత, విద్యుత్ దీపాలు వంటి పలు సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం నిమిత్తం నగరపాలక సంస్థ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భముగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం స్వచ్ఛతతో కూడిన పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమని ఆ మేరకు సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు మెరుగైన పారిశుధ్యాన్ని కల్పించే దిశగా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతి వార్డులో డ్రైనేజీ మురుగునీరు పారుదల, మెరుగైన శానిటేషన్, సెప్టిక్ ట్యాంక్ మరమ్మత్తులు, స్ట్రీట్ లైట్స్ నిర్వహణ , మహిళల రక్షణ వంటి పలు అంశాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే దిశగా కార్యాచరణతో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రాజమండ్రి రూరల్ ప్రాంతంలోని ప్రతి వార్డును పరిశీలించి స్వచ్ఛతే లక్ష్యంగా పరిశుభ్రతకు సంబంధించి సమస్యల యొక్క శాశ్వత పరిష్కారం తెలుసుకోవడం తో పాటు తాత్కాలిక అవసరాలు తీర్చడం గుడ్ మార్నింగ్ ప్రధాన ఉద్దేశమని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఐవోసీఎల్ కాలనీలోని మహిళలతో మాట్లాడుతూ వారు లేవనెత్తిన డ్రైనేజీ మురుగునీరు పారుదల, సెప్టిక్ ట్యాంక్ మరమ్మతులు, కాలనీలో శానిటేషన్, రాత్రి వేళల్లో విద్యుత్ దీపాలు వెలగడం లేదని, రాత్రి వేళల్లో కాలనీలోకి వచ్చేందుకు తాగుబోతులు, ఆకతాయిలతో ఆడపిల్లలు, మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మహిళలు మంత్రికి విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి మహిళలతో మాట్లాడుతూ ఐఓసీఎల్ కాలనీలో డ్రైనేజీ మురుగు నీరు సక్రమంగా పారుదలయ్యేలా, సెప్టిక్ ట్యాంకు లో నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారం చేపట్టే దిశగా నగరపాలక సంస్థ అధికారులు చర్యలు ఎస్ఈ పాండురంగరావును ఆదేశించారు. ఐవోసీఎల్ కాలనీ, శంభు నగర్లోని వీధుల్లో రాత్రి వేళల్లో విద్యుత్ దీపాలు వెలిగే విధంగా మున్సిపల్ కార్యాలయ విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా రాత్రి సమయంలో కాలనీలోకి వచ్చే ఆడపిల్లలకు, మహిళలకు ఆకతాయి నుండి

ఇటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేకమైన పోలీస్ నిఘా ఏర్పాటు చేయాలని, 100 కాల్ సెంటర్ ఫోన్, మహిళల సెల్ ఫోన్ లో దిశ యాప్ డౌన్లోడ్ చేసే ప్రక్రియను వారికి తెలియజేసి దిశా యాప్ సద్వినియోగం చేసుకునే విధంగా పోలీస్ అధికారులు మహిళలకు అవగాహన కల్పించాలని మంత్రి వేణుగోపాలకృష్ణ స్థానిక పోలీసు అధికారులను ఆదేశించారు.

మంత్రి వేణుగోపాలకృష్ణ కాలనీలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న సమయంలో స్థానికంగా బడ్డీలో హోటల్ నడుపుతున్న గున్నం వరలక్ష్మి వద్ద మంత్రి స్వయంగా పెసరట్లు వేశారు. ఈ సందర్భంగా కాలనీలో దివ్యాంగులతో మాట్లాడుతూ వారి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గతంలో రాజమండ్రి ప్రాంతంలో సమస్యలు పరిష్కారము కొరకు గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. సమస్యలు ప్రతి కాలంలో ఉంటాయని వాటికి పరిష్కారం కనుగొని పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని మంత్రి అన్నారు. అందులో భాగంగానే నేడు గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు అవకాశం కల్పించాలన్నారు. రూరల్ నియోజకవర్గ ప్రజలు ఏ కష్టం వచ్చినా సంకోచం లేకుండా తనకు వివరిస్తే పరిష్కరించడం జరుగుతుందని మంత్రి వేణుగోపాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎస్ఈ పాండురంగారావు, హెల్త్ ఆఫీసర్ ఏ.వినూత్న, మున్సిపల్ అధికారులు, సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : బుధవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి. కె. ప్రత్యూష కుమారి స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా "గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం, 1994" " న్యాయ సేవలు మరియు వారి సంరక్షణ పథకం, 2015" పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా న్యాయమూర్తి ప్రత్యూష కుమారి గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం, 1994 లో చెప్పబడిన నిబంధనల గురించి అవగాహన కల్పించారు. స్కానింగ్ పరీక్షలు నిర్వహించే ప్రతీ కేంద్రం రిజిస్ట్రేషన్ చేయబడి ఉండాలని, రిజిస్ట్రేషన్ లేకుండా పరీక్షలు జరిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. వైద్య సిబ్బంది కానీ పరీక్షలు నిర్వహించువారు కానీ ఆయా కేంద్రాలలో గర్భస్థ శిశువు యొక్క లింగాన్ని మాటలు, సైగలు, చిత్రాపటాలు ద్వారా కానీ మరే విధంగా కానీ తెలియజేయరాదని, గర్భిణీ స్త్రీలు మరియు వారి గర్భంలోని శిశువు ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొనేందుకు మాత్రమే ఈ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి మాధ్యమాల ద్వారా అయిన లింగ నిర్ధారణకు సంబంధించిన ప్రకటనలు చేస్తే 3 ఏళ్ల జైలు శిక్ష మరియు పది వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. రికార్డులు, రిజిస్టర్లు, రిపోర్టులు ఇతర సంబంధిత పత్రాలు భద్రపరచాలని అన్నారు. అంగన్వాడి కార్యకర్తలు, ఏ. ఎన్. ఎం లు ప్రత్యేక చొరవ తీసుకుని సామాన్యులకు ఈ విషయాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఎలాంటి న్యాయ సందేహాలు, న్యాయ సమస్యలు ఉన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని అన్నారు. జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి. కె. విజయకుమారి మాట్లాడుతూ లింగ నిర్ధారణ వల్ల జనాభాలో సమతుల్యత లోపిస్తుందని, అది సమాజానికి ప్రమాదకరమని అన్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకోవడం, సరైన ఆరోగ్య నియమాలను పాటించడం వల్ల ఆరోగ్యవంతమైన బిడ్డలు కలుగుతారని అన్నారు. ఇందు కోసం క్షేత్ర స్థాయిలో పని చేసే వారు కృషి చేయాలన్నారు.ఈ సదస్సులో డి.ఐ.ఓ. డా. ఎన్. రాజకుమారి, డిప్యూటీ డి.ఎం. హెచ్.ఓ. డా. ఎం.శ్రీహరి బాబు, వివిధ ఎన్.జీ.వో సంస్థలు, తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతిలో మెరుగైన ఫలితాలకు కసరత్తు

- జగనన్న విద్యాభారతి స్టడి మెటిరియల్ రూపకల్పన
- డివిజన్ వ్యాప్తంగా విద్యార్థులకు స్టడి మెటిరియల్ పంపిణి
- డివైఇఓ దాట్ల సుభద్ర

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పదవ తరగతి ఫలితాలల మెరుగైన స్థానం సంపాదించేందుకు విద్యాశాఖాధికారులు కసరత్తు ప్రారంభించారని, దానిలో భాగంగానే పదవ తరగతి ఫలితాలలో పెద్దాపురం డివిజన్ జిల్లాస్థాయిలో అగ్రస్థానంలో ఉండేందుకు ఇప్పటికే విద్యాశాఖాధికారులతో పాటు ఉపాధ్యాయులతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పిఠాపురం డివైఇఓ దాట్ల సుభద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జిల్లా పరిషత్ యాజమాన్యం కూడా తన వంతు కృషి చేస్తుందని, గత ఏడాది మాదిరిగానే, ఈ ఏడాది కూడా "జగనన్న విద్యాభారతి" స్టడి మెటిరియల్ పంపిణీ చేసినట్లు డివైఇఓ తెలిపారు. అంతేగాకుండా విద్యార్థులకు ఉదయం, సాయంత్రం సమయంలో ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పాటు ప్రస్తుత విద్యా సంవత్సరంలో జూలై నుండి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతీ సంవత్సరం నవంబర్ నుండి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుండగా, ఈ ఏడాది జూలై నుండే ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించడం గమనార్హం అని ఆమె పేర్కొన్నారు. పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతే లక్ష్యంగా ఏటా జగనన్న విద్యాభారతి పేరుతో జిల్లా పరిషత్ యాజమాన్యం స్టడి మెటిరియల్ అందజేస్తుందని, ఈ సంవత్సరం కూడా దానిని రూపొందించి, ముద్రించి,ఆయా మండల విద్యాశాఖాధికారుల ద్వారా పదవ తరగతి విద్యార్థులకు అందజేయడం జరిగిందని, వీటిని తెలుగు మీడియం, ఇంగ్లీషు మీడియం విద్యార్థులకు స్టడి మెటిరియల్ అందజేసినట్లుతెలిపారు.అలాగే ఈ స్టడి మెటిరియల్‌ను ఆయా గ్రామాలలోని ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. పెద్దాపురం డివిజన్‌లో పెద్దాపురం, జగ్గంపేట, ప్రత్తిపాడు, కిర్లంపూడి, శంఖవరం,రౌతులపూడి, తొండంగి, కోటనందూరు, తుని, ఏలేశ్వరం,గండేపల్లి మండలాలలో 56 సెంటర్‌లలో 12,845 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కానున్నట్లు వీరిలో 11,087 మంది రెగ్యులర్, 1758 మంది విద్యార్థులు ప్రైవేటు విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆమె తెలిపారు.

ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేస్తే అనారోగ్యమైన సమాజానికి బీజం పడుతుంది

- గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ పోషణ ప్లస్ ఆహారాన్ని అందిస్తున్నాం
- అందరికీ వైద్య సేవలు అందించే దిశగా అనేక సంస్కరణలు సీఎం జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారు
- మంత్రి వేణుగోపాల కృష్ణ

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తే అనారోగ్య సమాజానికి బీజం పడుతుందనే భావనతో ఆరోగ్యవంతమైన సమాజం కొరకు ప్రతి ఒక్కరిలో ఆరోగ్యం పట్ల అవగాహన శ్రద్ధను పెంచే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ సంక్షేమం రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి మరియు రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ పేర్కొన్నారు. బుధవారం స్వచ్ఛత మన బాధ్యత.. గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా రాజమండ్రి 17వ వార్డు శంభు నగర్ లోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ సంక్షేమం రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి మరియు రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ పాల్గొని ఆసుపత్రికి వచ్చే రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రజారోగ్య సంరక్షణ లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. పేదరికంలో ఉన్న ప్రజలు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తే అనారోగ్య సమాజానికి బీజం పడుతుందనే భావనతో ఆరోగ్యవంతమైన సమాజం కొరకు ప్రతి ఒక్కరిలో ఆరోగ్యం పట్ల అవగాహన శ్రద్ధను పెంచే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో జగనన్న ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భంలో ఉన్న శిశువు కూడా ఆరోగ్యంగా పుట్టాలన్న లక్ష్యంతో గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ పోషణ ప్లస్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం పౌష్టికాహార అందించడం జరుగుతుందన్నారు. గత నాలుగు సంవత్సరాల పాలనలో సీఎం జగన్ మోహన్ రెడ్డి వైద్య ఆరోగ్య రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ 55వేల మంది వైద్య సిబ్బందిని నియమించారన్నారు. ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని రాజమండ్రి లో నూతనంగా వైద్య కళాశాలను కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఫ్యామిలీ కాన్సెప్ట్, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ ద్వారా సకాలంలో ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని మంత్రి అన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆరోగ్యశ్రీ ద్వారా రు.2.5 లక్షల ఖరీదైన కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తే, ఆయన తనయుడు గా నేడు సీఎం జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజలకు రు.25 లక్షల ఖరీదైన కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. నాడు 14 సంవత్సరాలు పాలను చేసిన ప్రతిపక్ష నాయకులకు ప్రజారోగ్యం పట్ల ఎటువంటి శ్రద్ధ తీసుకోలేదన్నారు. మంత్రి ఈ సందర్భముగా జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరానికి వైద్య సేవలు పొందేందుకు విచ్చేసిన మహిళలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులతో మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా వైద్య రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి అమలు చేస్తున్నారని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ ఎం మనాంద్ చంద్‌తో మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అందిస్తున్న వైద్య సేవలు తెలుసుకొని మందులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం శంభు నగర్‌లో ఉన్న రైతు బజార్ పరిశీలించి వినియోగదారులకు అందుతున్న సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎస్ఈ పాండురంగారావు, హెల్త్ ఆఫీసర్ ఏ వినూత్న, పీహెచ్సీ డాక్టర్ ఎం మనాంద్ చంద్,మున్సిపల్ అధికారులు, సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ఒక మంచి ఆలోచన

- ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచన స్ఫూర్తి నిస్తోందని ప్రశంస
- టీబీ బాధితునికి నిక్షయ మిత్రా కిట్స్ పంపిణీ - కేంద్ర మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్

రాజానగరం, మేజర్ న్యూస్ : ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చెయ్యడం సాధ్యం అవుతుందని కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ సహాయమంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ స్పష్టం చేసారు. బుధవారం ఉదయం రాజానగరం మండలం లాలా చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (సి జి హెచ్ ఎస్) ను కేంద్ర సహాయ మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ సందర్శించడం జరిగింది. కేంద్ర మంత్రి వెంట కలెక్టర్ కె. మాధవీలత పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ సహాయమంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ మాట్లాడుతూ , కేంద్ర ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం ద్వారా అందచేస్తున్న వివిధ ఆరోగ్య సేవలు వివరాలు తెలుసుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలకు అందచేస్తున్న వివిధ ఆరోగ్య సేవలు వివరాలు తెలుసుకున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ చేపట్టి ఇంటింటికి వెళ్లి ప్రజలకి వైద్య సేవలు అందించే కార్యక్రమం సమర్థవంతంగా చేపట్టడం పట్ల కేంద్ర మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులు ద్వారా వైద్య సేవలు అందించే క్రమంలో ప్రజల వద్దకే వైద్య సేవలు తీసుకుని వెళ్ళే ఆలోచన స్ఫూర్తి కల్పిస్తోందని ఎస్పీ బఘేల్ పేర్కొన్నారు. ఆమేరకు వైద్య సేవలు అందించడంతో పాటు, ఉచితంగా పరీక్షలు చెయ్యడం, మందులు అందించడం పట్ల తీసుకుంటున్న చర్యల నేపథ్యం లో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చొరవను అభినందించారు. కేంద్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య పరంగా తీసుకుంటున్న చర్యలకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేసేలా నిలుస్తాయని పేర్కొనడం గమనార్హం. జగనన్న కంటి వెలుగు లబ్దిదారునికి కేంద్ర మంత్రి కంటి అద్దాలు అందచేశారు.

పి హెచ్ సి ద్వారా అందచేస్తున్న వైద్య సేవలు నిక్షిప్తం చెయ్యడం ద్వారా ఫాలో అప్ వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రతి వ్యక్తి యొక్క ఆరోగ్య డేటా ఎంట్రీ చెయ్యడం జరుగుతున్నట్లు వైద్యాధికారులు వివరించారు. అంతకు ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ చేపట్టి ప్రజల వద్దకే వైద్య సేవలు తీసుకుని వెళ్ళడం జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత కేంద్ర మంత్రి కి వివరించారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత ఇంటింటి సందర్శన ప్రస్తుతం జరుగు తున్నట్లు , ఆరు నెలలు కు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. తొలి విడత ఆరోగ్య సురక్ష కింద 468 వైద్య శిబిరాలు నిర్వహించి, 231224 మందికి వైద్య సేవలు అందించినట్లు తెలియ చేశారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా ఇంటి వద్దనే విద్య సేవలు అందించే క్రమంలో ఒక లక్ష 82 వేల గృహాలను సందర్శించినట్లు తెలియ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో 108 , 104 అంబులెన్స్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టరు సి. యస్వంతకుమార్, డియంహెచ్ ఓడా. కే. వెంకటేశ్వరరావు, డి సి హెచ్ ఎస్ డా ఎమ్. సనత్ కుమారి, స్థానిక నాయకులు సోము వీర్రాజు, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

- వైస్‌ఛైర్మన్

పెద్దాపురం, మేజర్ న్యూస్ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పెద్దాపురం మున్సిపల్ వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ తెలిపారు. బుధవారం పెద్దాపురం పట్టణంలోని గోలివారి వీధి - 2 సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మున్సిపల్ కమీషనర్ జె.సురేంద్ర ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, కౌన్సిలర్ త్సలికి సత్యభాస్కరరావులు పాల్గొని మాట్లాడుతూ ఇంటి వద్దకే వైద్య సేవలను తెచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని కావున ప్రతీ ఒక్కరూ ఈ ఆరోగ్య సురక్ష క్యాంపులను సద్వినియోగం చేసుకుని ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. కౌన్సిలర్ విడదాసరి రాజా, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు డా.అనూషరాయ్ తెలుపుతూ ఈ క్యాంపు నందు 14 రకల టెస్టులతో పాటు 150 రకాల మందులు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. ఈ క్యాంపు నందు గైనకాలజిస్ట్ డా.సత్యవాణి, జనరల్ సర్జన్ డా.శిరిష, పలువురు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్టాఫ్ నర్స్ దుర్గాభవాని, హెచ్.వి.వీరలక్ష్మీ, శివరత్నం, భుజంగరావు, నాగభూషణం, కాతే జగపతిరాజు, విమల, రమణమ్మ, బేబీ, తదితరులు పాల్గొన్నారు.

బ్యాట్ పట్టి.. భుజం తట్టి ..

ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో మంత్రి వేణు

-గ్రామీణ యువకుల ప్రతిభను వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్రా
-క్రీడా అంబాసిడర్‌లుగా వై.లలితా దేవి, ఎన్.ప్రజ్ఞ
-అమ్మ ఒడి అనే విద్యా ఔషధంతో సీఎం జగన్ మోహన్ రెడ్డి బాల కార్మిక వ్యవస్థను రూపుమాపారు
-మంత్రి వేణుగోపాలకృష్ణ